# చీడ

## 1

కృష్ణా! అలావున్నావేమే తల్లీ? బిడ్డలతల్లివై, సంపాదనపరుడైన మొగుడొచ్చి, స్వంతయింట్లోనే ఉంటూ రెండు పూటలా వండి పడేసే అత్తగారుండగా, గర్వంగా తిరక్క, బిక్కచూపులూ, కుక్కపిల్లలాగా తిరుగుతున్నావేమే తల్లీ! అమ్మమ్మ సుందరమ్మ వంటకుపక్రమిస్తు అన్నది. పెద్ద మనమరాలు కృష్ణవేణినీ, దాని కాపరాన్నీ, దాని పిల్లల్నీ చూసి నాలుగురోజులింత రుచిగా వండి పెడదామని వచ్చింది. హవేలీ అంతయిల్లూ, కృష్ణవేణి బిడ్డలు ముత్యాలల్లే కనిపించారు కృష్ణాకి మళ్లా నెలతప్పినట్టున్నది వడలిపోయి, బడలి పోయి నీరసించి, యెక్కడపడితే అక్కడ నేలమీదే పడుకుంటున్నది లేనివోపిక తెచ్చుకుని లేచి మళ్లాపని చేసుకుంటున్నది. అన్నం పెట్టి కృష్ణా! రామ్మా! అపని తర్వాత చేద్దువుగాని. అన్నం చల్లారుతున్నది అని పిలిస్తే వచ్చికూచుని యింత యెంగిలి పడుతుంది మారువడ్డనే లేదు.

అత్తగారు యాత్రలు చేసివస్తానని వెళ్ళిందిట ఆమె యీడు వారు బంధువులు, చెలికత్తెలు పిలుచుకెల్లారుట రెండు రోజులైంది అత్తగారు వెళ్లి మొత్తం పది హేనురోజులు యాత్ర

సుందరమ్మ అమ్మమ్మ పెందరాళలేచి, పనిమనిషికి గిన్నెలేసి వేడికాఫీ దానిగిన్నెలోపోసింది, గి న్నె లు తో మి బోర్లిస్తే, నీళ్లుజల్లి తిరగదీసి. మళ్లాకడిగి, లోపల పెట్టుకున్నది స్నానం కానిచ్చి మాడిబట్ట పట్టుబట్ట కట్టివచ్చి, ఇడ్లీ, ఉప్మా, కాఫీ చేసింది తినేపిల్లలు తిని బడికి పరుగెత్తారు, చుట్టాలూ,

స్నేహితలూ వాళ్ళవన్లమీద పూళ్లోకెళ్లారు మనమరాలి చేత తిని పించి. కాఫీతాగించి, తానూ ఫలహారం చేసింది.

చాలా బావున్నదమ్మమ్మా ఉప్మా యిడ్లీపచ్చడి కంది పొడీ చాలారుచిగా వున్నాయి, అన్నది కృష్ణా.

మధ్యాన్నం సరీగ్గా పన్నెండింటికి భోజనాలై నై నాలు గున్నరకి మొదలుపెట్టి అట్లువేసి అందరికీ పంచింది సుంద రమ్మ టీ వేసి అందరికీపోసింది.

బాగుచేయాల్సిన పదార్థాలు బాగుచేస్తు మార్కండేయ చరిత్ర. రుక్మాంగద చరిత్ర వాడింది కృష్ణా ప్రక్కనే మంచం మీద పడుకుని సంతోషంగా విన్నది పిల్లలు నవ్వుతూ గంతు లేస్తూ విన్నారు పనిమనిషి యిల్లు చిమ్ముతూ పక్కగా చూస్తు నవ్వుతూ విన్నది,

మీరుంటే యిల్లు సందడిగా వున్నదమ్మగారు మనమ రాలు నవ్వుతూ తిరుగుతున్నారు ఓవారముంటారా? అన్నది

అలా అంటావేం దుర్గమ్మా మీపెద్దమ్మగారు యింటికి నిండుగా రథమంతవుంటుదిగా ఆవిడవేపు వారూ వచ్చిపోతూ సందడి చేస్తారు.

దుర్గ చీపిరికిందబడేసింది చేతులు తిప్పుతూ అభిన యిస్తూ అన్నాది.

ఆ.ఆ. సందడిలేకేం, యెప్పుడూనసే యెప్పుడూసాధింపే యేదోతప్పు పడుతూనేవుంటారు పెద్దమ్మగారు, అమ్మపని అందిస్తూనేవుంటుంది, ప ప్పు రుబ్బ న్వా లి గి న్నె లు

రెండు సార్లు కడగాలి బట్టలు పిండి ఆరేయాలి. సేయ లేదు చూలాలు అని నేను వుతికి పిండి ఆరేస్తానంటే, వీల్లే దన్నారు. పిండినబట్టలు నేలమీదుంచితే లేదా పీటమీదుంచితే మళ్లాటాల్సిందు నీళ్లుపోయిస్తాదమ్మ చేత మళ్లాపిండాలి ఈఆచారం చాలక అమ్మగారితమ్ముడు వచ్చి బకాసురునిలాగా తిని అప్పుకి పురెక్కించి పోతాడు ఇంక బాబూ పెద్దమ్మగారు అమ్మ గారి మీద విరుచుకుపడతారు ఆమెపుట్టింటారు రాగూడదుట తల్లినా[లోజులుండి "చేసివడదావచ్చారు పొమ్మందింటాగికి వస్తారు వట్టి చేతులతో వస్తారు గట్టిచేతులతోవెళ్తారు అనిసాధింపు. మీవాళ్లను వెళ్ళిపొమ్మను ఇక్కడేం వనిమీదున్నారు. అంటారు బాబు అని వింటూచూస్తున్న చిన్నబాబు శామ్‌బాబు నవ్వుతూ అడిగాడు నీవేపువాళ్లూ, మాఅమ్మవేపువాళ్లూ రావటంలేదూ? వాళ్ళను వెళ్ళమనవేం? మాఅమ్మవేపు వాళ్ళనే వెళ్లిపొమ్మన మంటావేం?

మేనమామ తండ్రితో సమానం మా అమ్మకలవారి బిడ్డ ఆమెవేపు వారు వస్తూ కూరో, నారో, వప్పో, వురగాయో, చీరోసారో తెస్తారు అని చిన్నబాబు నోరుమూయించారు.

అక్కకూతురుకి పెళ్లిడౌసున్నదని అమ్మగారి తమ్ముడు గారు సంబంధాలు తెచ్చారు పెద్దమ్మగారు తనతమ్ముడు చెప్పినసేరాలు విని, అసంబంధాలు రెండు తిప్పివంపేశారు పెదమ్మగారి తమ్ముడు బాగా మేసి కావాల్సినవన్నీ అక్క నడిగి తీపికెళ్తాడు పేచీపెట్టకుండా పోసేపోడాతమ్ముడు పిల్లలకి కబుర్లుచెపుతూ తల్లి మీదా తం[డిమీదా నేరాలు చెప్పి ద్వేషం బెట్టు చేపి పోతాడు మీరిక్కడేవుండండి అమ్మగారు! తలవిది

లించి, మూతి యిటూ అటూ తిప్పి చీపిరందుకుని యిల్లు చిమ్మి వెళ్ళిపోయింది దుర్గ.

రాత్రిభోజనాలయాక మనమరాలి వీపు మీద రాస్తూ, మంచం మీద కూచునివున్న సుందరమ్మ మళ్లా అడిగింది.

అత్తగారు దయగా చూడదుటే కృష్ణా! కృష్ణవేణి పేలవంగా నవ్వి అన్నది.

దయగానే చూస్తుంది అమ్మమ్మా! కాఫీబొచ్చెలు కడగలేపు వచ్చేపోయేవారితో చాలా బొచ్చెల కడగాల్సి వస్తున్నది. నాకాఫీగిన్నె నేతోముకుంటాలే అబొచ్చెలన్నీ దగ్గకి వేయి నెలలు నిండుతున్నాయి నీటు తీసికెళ్లటానికి మీఅమ్మా రాలేదు పోనీమనుషుల్ని పంపలేదు. చాలా బలగముండాలే మీ అమ్మకూ మీనాన్న ఉద్యోగస్తుడేగా అన్నదత్తగారు అమ్మమ్మా నేనూ ఊరోకోలేక సరసమాడాలని అంటించానమ్మమ్మా పడివూరుకో గలిగిందీ. లేదు. మూడురోజులు యేకబిగిన పాధించింది యెదురు తిరిగి అన్నానని మామగారూ నన్నెదులిపేశారు విసుగేసి జవాబిచ్చానమ్మమ్మా యెప్పుడూ తప్పులునావే యేం చేశానూ మొగుడు సంపాదనపరుడే సోమరిగాదు పిల్లల్ని కంటూనే వున్నాను ఇప్పుడంతా డాక్టరమ్మని సంప్రదించి యెబార్షన్ చేయించుకుంటున్నారని అంటే మాకా అలవాటు లేదని కసిరి కొట్టారు బాధకలిగింది మాతమ్ముడేం సంపాయిస్తున్నారత్తయ్యా భూములన్నీ అమ్మేస్తున్నారు భార్యాకి ఉబ్బసం యేమీ చేయలేదు కనలేదు, సీజరియన్ ఆపరేషన్ చేయించాల్సి వచ్చిందిట పదివేలు వదిలినాయని గొప్పలు చెప్పుకునారు మీతమ్ముడు తనయిల్లాలిని ఒక్కమాటనరు

నేనెందుకు లోకువైనాను,మీతమ్ముడు యాభై వేలు అప్పు అడిగితే, మీ అబ్బాయి యివ్వలేనన్నారు. అంతటితో వదలక మామగార్ని కదిలించారు,

అప్పు యిప్పించుబావా! నీకు పరపతి బాగావున్నది, చేబదులుగా యిప్పించు, అని అడిగితే మామగారు యిప్పించలేదని, మీతమ్ముడు నామీదా మావాళ్ళమీదా బాగా చాడీలు చెప్పి మిమ్మల్ని పొగడి యిచ్చకాలాడి, బియ్యం పప్పులూ మూటకట్టుకుపోయారు. అన్నా నమ్మమ్మా దానిమీద అత్తగారు చెడామడా నాలుగు తిట్టి యింటిగుట్టుబైటబెట్టానని అలిగిపడుకున్నారు భర్తగారామె పక్షమే వంటచేయలేదత్తగారు వచ్చిపోయే వారికీ అత్తె సర్లుపెడుతూ వడ్డనచేస్తుంటే హతమ్మారింది, మామగారూ, కొడుకుగారూ అత్తగార్ని సముదాయించారు. కోడల్ని పంపేస్తాం అవ్వతరవాత లేచిందత్తగారు పంపేయటానికి నేనేమి పనిమనిషినా అమ్మమ్మా అత్తగారి తమ్ముడొస్తున్నాడంటెనే, దడపుడుతుంది పిల్లల్ని కసురుతాడు అజాగర్తగావుంటే దొంగతనం గూడా చేయగలస్తోమత ఉన్నాదమ్మమ్మా అత్తగారి జిగినీ గొలుసు పోయింది స్నానం చేస్తూ. బావదగ్గరేవున్న తులసికోటలోని తులసిచెట్టుకు తాకించారుట అత్తగారు అది తొమ్మిదిశవర్లు అచీదవెందుకు వదిలించుకోదో, యెందుకురానిస్తుందో అత్తగారు భగవంతునికెరుక అని కళ్లుమూసుకున్నాది కృష్ణ,

2

చిన్నమ్మమ్మా! నేను పరీక్షకు కూచోబోవటం లేదు ఫస్ట్ క్లాస్ రాదు, మొదటి రాంకురాదు యెమ్మెస్సీలో సీటుతెచ్చు

కునే అవకాశం వుండదు వచ్చేయేడు పరీక్షరాస్తానని నాన్నతో చెప్పేకున్నామ డాక్టర్ సర్టిఫికేట్ తెచ్చి, కాలేజీ ప్రిన్సిపాల్ కిచ్చా నాన్నా పిన్సిపాలూ దయతో, వచ్చేయేడేపరీక్ష వ్రాద్దువుగాని అన్నారు అన్నాడు జగ్గుబాబు.

చిన్నమ్మమ్మ అడిగింది యెందుకు పరీక్షలు వ్రాయవూ సోమవారం నించీ పరీక్షలు మొదలవుతున్నాయన్నారే మేము వచ్చామన్నా పోతాంలే అనినవ్వింది.

నిలబడేవున్న జగ్గుబాబు అన్నాడు.

అవును బాగానే వూహించావు పోతాంలే అన్నావుగానీ పోతాలే అనాలి అలాగే చేసావు అంటీని యిక్కడ దిగవిడిచి పోవటానికే యేదోమిషపెట్టి వస్తావు పోగలవుగూడాను ఆసంగతి యిరుగూపొరుగుకి తెలుసు పిల్లిపాలు తాగుతూ తన నెవరూ చూడటం లేదనుకుంటుందిట అని పక్కనే మూతతీసివున్న పెట్టె గుడ్డలు సర్దివున్న దానివంక చూసి, అటువేపు వెళ్ళి పెట్టె మూసేశాడు.

అంటీ యేంచేసిందిరా జగ్గా? ఉన్నకానీ యేదో మీకే పెట్టుకుంటానంటుంది మీచిన్నప్పుడు తరుచూవస్తు మిమ్మల్ని యెత్తుకు పెంచింది గాదూ, అమమకారంచావక చూస్తాన టె వెంటపెట్టుకు వచ్చా అన్నది చిన్నమ్మమ్మా బియ్యంచాట అందుకుని రాళ్లు యేరసాగింది.

అవును చిన్నమ్మమ్మా! పైకి అలాగే చాటుకుంటున్నారు మీరిద్దరూ అసలు వుద్దేశం పైకి చెబితే బాగుండదమ్మమ్మా!

మమ్మల్ని పనికిరాని వాళ్ళనిచేయటానికే వస్తారంతా మమ్మల్ని కాపాడే మాఅమ్మ మమ్మల్ని వదిలివెళ్ళిందిగదూ చులకనైనాము చులకనమారి తల్లిలేని సుతుడు కూమారా అని భారతంలో గోవ్యాఘ్రసంవాదమనే వుపాఖ్యానంలోచదివాను అది నిజం మాఅమ్మపోగానే అందరికీ లోకువైనాము. ఆంటీ, వున్నకానీ యేదో యిస్తున్నట్టు కనబడుతుందిగానీ పదిరూపాలు లాగుతుంది, దూబరా మనిషి అసలువున్న మాటంటే బావుండదేమో వున్నమాటంటే వులుకెక్కువని, మీరురాగానే, చావులేదా జబ్బు లేదా దారిద్ర్యం మీవెంటవస్తాయి. ఓసారివచ్చారు మీరిద్దరూ నడకవచ్చిన నా తమ్ముడు కాంతాగావు న్యుమోనియావచ్చి పోయాడు నీలంగా అయిపోయి పోయాడెందుకనో తర్వాతోసారి వచ్చి నవ్వుతూ, యింతవుడకేసిపెట్టి మా మమ్మాపోయింది జబ్బుయెక్కువైన నీకొడుకు రాజశేఖరం మా మయ్యను తెచ్చారు మీవెంట అదేం జబ్బో! అదీకుదర్లేదు అయినా మాయింటోనే పోయాడు అమరసబీడు మామయ్యకొడుకును హాస్పటల్లో యెడ్మిట్ చేయాలని వచ్చారు వాడిదేంజబ్బో నెలతిరకు ముందే పోయాడు నాలుగో యేడే పోతాడని తెలిసే తీసుకొచ్చారేమో! అంత్యక్రియలిక్కడచేయాలనేమో ఇలా యెన్నిటికి తట్టుకోగలను మానాన్న కొద్దిగానన్నా మా అమ్మకు వెరిచాడేమో వచ్చారు చివరికాలివిడా దక్క లేదునాన్నమే మీరిద్దరు అమ్మకుడెలివరీ కష్టమైంది ఆపరేషన్ జరిగింది అమ్మాపాపా వెళ్ళిపోయారు. మానాన్న తాతాకార్సారం చేశాడనీ ముందే హాస్పటల్లో చేర్పిస్తే బతికేదనీ వలవలాయేడిచి మానాన్నను దూషించారు.

మళ్లావచ్చినప్పుడింకో కష్టం చూశాను మమల్ని అంటి పెట్టుకునివున్న మా మామయ్య మీదికి నేరమెక్కింది ఆయన కవమానంగా తోచి మాయమైనాడు బాంక్‌యేజెంట్ యెంత మంచి ఉద్యోగం!

చిన్నమమ్మా, అప్పుడు నువ్వు అంటీ దావాలో చిక్కుకున్నామనీ, కోర్టులోడబ్బు కట్టి భూమిస్వాధీనం చేసుకోలనే వ్యవహారం మీద వచ్చారు ఈ అంటీ పెళ్ళిండేమామేనత్తను మోసగించాడు అమెకేరాప్టర్ హోమ్‌లో దాక్కుని అక్కడేయేదో పని చేసుకుంటున్నది యెవరింటికీ రాదు,

మా అక్క పెళ్లిచూపులనాడు, అక్కనుపాట పాడమని అడిగారు, పెళ్లివారు అక్కడే హాలులో నిలబడివున్న అంటీ, మా అమ్మాయికి సంగీతంరాదు వంటమనిషిగా పనికొస్తుంది. చేసుకోండి అన్నది అపెళ్లినిశ్చయంకానేలేదు అక్కని కవడిం ది ఆరవసారి పెళ్లాడదలచివచ్చినవాడు పాటాపద్యం అక్కర్లేదు పెళ్లిచెసేస్తే తీసుకుపోతాను గల్ఫ్‌లో ఉద్యోగం పోవాలి అన గానే అక్క పెళ్లాడి వెళ్ళిపోయింది.

మా అత్తకొడుకు చంద్రం మెడిసిస్ యెంట్రెన్స్ వ్రాయిస్తా అని కోచింగ్ సెంటర్‌కి వెళ్తూచదువుతూ తయారౌతున్నాన్నాక్తూ అంటీ యిక్కడచెరి చేసిన అల్లరి యింతా అంతాకాను చంద్రిం యెన్ట్రెస్ పాస్కానేలేదు చేసేదిలేక టూటోరియల్ స్కూల్లో ట్యూటర్ చేరాడు.

ఇపుడు చెల్లి, తమ్ముడు ఇంటర్ ఫైనల్స్ వ్రాయాలి పేపర్లు లీక్ అయినాయని పరీక్ష వాయిదా వేశారు మళ్లీపరీక్ష నిర్ణయిస్తే నిర్దయమనయేనాటికి చీడవదిత్తే అదృష్టవంతులమే.

కష్టదశలోవస్తే. మీపిల్లలు అవమానిస్తున్నారని మా నాన్నను నొవ్వనాడుతూ దీనాలాపాలాడుతూ, మోసగిస్తు న్నారు మానాన్నకు చీడ పట్టింది, వదిలించుకోలేక అవస్థ పడుతున్నాడు అలా అంటూ మూసిన పెట్టె అందుకున్నాన్నాడు జగ్గూ! జగ్గా! కమాన్ లేట్‌తున్నదని వీధిలో కేక వచ్చేయ్! అనే అరుపు విని జగ్గు అంగలేస్తూ వెళ్ళిపోయాడు.

ꟾ[•]ꟾ